జిల్లాలో యూరియా కొరత లేదు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్

4

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం। 1। సెప్టెంబరు। 2025। పేజీలు 4

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

3

అదరహో సద్దుల బతుకమ్మ సంబురాలు

పదవి విరమణ సిబ్బందికి సత్కారం

4

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ పరిశీలన

4

హిందువుల అస్తిత్వానికి పునర్వైభవం తీసుకురావాలి

భిక్కనూరు,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో విస్తృతంగా పనిచేసిన కార్యకర్తలకు, హిందువుల అభివృద్ధి కోసం పనిచేసిన వారి అభివృద్ధికి పాటుపడిన వారికి, ఈరోజు శతాబ్ది శుభాకాంక్షలు తెలుపుతూ, కులము, మతము ,ప్రాంతము ,వర్గము అని తేడా లేకుండా పార్టీలకతీతంగా అన్నింటినీ పక్కనపెట్టి కేవలం నేను హిందువును అని ధైర్యంగా ఆ చాటడమే ధ్యేయంగా ఆర్ఎస్ఎస్ స్థాపించబడిందని, భారతదేశ అభివృద్ధి కోసం, ఐక్యత, సాంస్కృతి, వారసత్వ పరంపరను భవిష్యత్ తరాలకు అందించడం కోసం ఆర్ఎస్ఎస్ అడుగులు వేస్తోంది.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బిజెపి జిల్లా కోశాధికారిగా రమేష్ రెడ్డి ఎన్నిక

భిక్కనూరు, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన రెడ్డిగారి రమేష్ రెడ్డి గత 40 సంవత్సరాలుగా బిజెపి పార్టీకి నిరంతమైన సేవలను అందిస్తూ, ఒక సాధారణ కార్యకర్తగా మొదలై గ్రామ అధ్యక్షుడిగా,మండల అధ్యక్షుడిగా, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, తన యొక్క సేవలను గుర్తించి జిల్లా కోశాధికారిగా నియమించడం జరిగింది.పార్టీలకు అతీతంగా నిస్వార్థమైన సేవతో, పేద, ధనిక అనే వర్ణబేదన లేకుండా, కులమత విచక్షణ లేకుండా అందరితో కలుపుగోలుగా ఉంటూ, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎటువంటి అహంకారపూరితమైన ఆలోచన లేని యదార్థ వ్యక్తిగా అందరికీ సుపరిచితుడైన ఈయనకి జిల్లా కోశాధికారిగా నియమించడం పట్ల బీజేపీ మండల స్థాయి కార్యకర్తల నుండి ,జిల్లా స్థాయి కార్యకర్తల వరకు శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో సత్కరించడం జరిగింది.జిల్లా కోశాధికారి మాట్లాడుతూ...కామారెడ్డి జిల్లా ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణ రెడ్డికి, మరియు అధ్యక్ష లు నీలం చిన్న రాజులు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు పార్టీకి నిస్వార్థమైన సేవలను అందిస్తానని తెలిపారు.

జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడుగా తుమ్మ బాలకృష్ణ

జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు
కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 30. (ప్రజాజ్యోతి)
సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన బాలకిషన్ భారతీయ జనతా పార్టీ గ్రామ అధ్యక్షుడిగా భారతీయ రాష్ట్ర కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు భారతీయ జనతా పార్టీకి అభినందనలు తెలియజేశారు. స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని బాలకిషన్ తెలిపారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

ఎస్సై యం.రాజేష్ చంద్ర.

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 30. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ భద్రతను మరింత మెరుగుపరచడానికి నిజాంసాగర్ చౌరస్తా మరియు న్యూ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను సమగ్రంగా పరిశీలించారు. న్యూ బస్టాండ్ నుండి లింగంపేట్ మరియు ఎల్లారెడ్డి వైపు వాహన రాకపోకలు సాఫీగా సాగేలా ట్రాఫిక్ సిగ్నల్స్ ను తనిఖీ చేసి, ఇకపై వాహనదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ట్రాఫిక్ ఆర్ఎస్ఐ మహేష్ కి సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అని, సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. ప్రతి ప్రయాణంలో ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా సురక్షితం అవుతుందని, రాంగ్ రూట్ లేదా అశ్రద్ధగా డ్రైవ్ చేయడం ప్రమాదాలను పెంచుతుందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగంతో డ్రైవ్ చేయకూడదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అదే విధంగా సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలు %-% ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్-సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం/రాష్ డ్రైవింగ్ %-% లాంటివి చేస్తే వాహనదారులకు ట్రాఫిక్ చలాన్‌లు జారీ చేయబడతాయని తెలిపారు.అందువల్ల, కామారెడ్డి పట్టణ పౌరులు మరియు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించి, పోలీసులకు సహకరించాలని కామారెడ్డి ఎస్పీ తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ మహేష్, టౌన్ ఎస్సై నరేష్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు..

సామూహిక సత్యనారాయణ వ్రతం

రామారెడ్డి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)
గాంధీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవమును పురస్కరించుకొని అష్టాదశ శక్తి పీఠాలను ప్రతిష్ఠించడం జరిగింది. ప్రతి ఏడు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ప్రతిరోజు అమ్మవారి అవతార అలంకారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది.9వ రోజు సందర్భంగా అమ్మవారి దుర్గామాత అలంకారం సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతములు జరుగినవి కార్యక్రమం లో 12 మంది దంపతులు జంటలు సత్యనారాయణ వ్రతంలో పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతిరోజు ఉదయం వేళ సాయంత్రం వేళ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. పూజ కార్యక్రమం తర్వాత భజన కార్యక్రమం, దాండియా, కోలాటలు ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో మహిళలు,మాల స్వాములు, కండువా స్వాములు, బాల స్వాములు, కంకణం స్వాములు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం గాంధీ యువజన సమాఖ్య పాలకమండలి ఆధ్వర్యంలో జరిగింది.

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 30
బీబీపేట మండల కేంద్రంలో సోమవారం రోజున దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ నగరేశ్వర దేవాలయంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రాంగణంలో" గాయత్రి మహా యజ్ఞం" వేద పండితులు శ్రీ చిద్గుణ శర్మ మరియు శ్రీ మనోజ్ పాండే వారి ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి మహా యజ్ఞంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. తదనంతరం తీర్థ ప్రసాదాలు మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు మహిళలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 30
బి పేట మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి ఈ దసరాకు 100 సం:ల సందర్భంగా. విజయదశమి శతాబ్ది ఉత్సవాలు.. దేశవ్యాప్తంగా నిర్వహించాలని సంఘ సూచన మేరకు బీబీపేట గ్రామంలో నిర్వహించిన శతాబ్ది ఉత్సవానికి ముఖ్యఅతిథిగా ఏదుల్ల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సంఘ్ దేశం కోసం పనిచేయడం ప్రపంచ దేశాలు సంఘ్ పని గొప్పతనాన్ని కొనియాడుతుందని తెలిపారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన శ్రీ పాపయ్య గారి గోవర్ధన్ రెడ్డి గారూ మాట్లాడుతూ..దేశ సేవలో సంఘ్ పాత్ర ఎంతో గొప్పదని... దేశంలో ప్రపంచంలో ఎన్నో సంస్థలు సంఘాలు ఏర్పడ్డాయని.. కానీ కాలగమనంలో గతించాయన్నారు.. కానీ సంఘ్ మాత్రం దేశ దీర్ఘ కాలిక ప్రయోజనాలకు కోసం మాత్రమే పని చేసిందని %౮% భవిష్యత్తులో కూడా చేస్తుందని తెలిపారు..
దేశ సేవలో వేలాదిమంది ప్రచారకులు (పూర్తి సమయ కార్యకర్తలు) కుటుంబాలని వదిలి భరతమాత సేవలో పునరింకితులవుతున్నారని దేశ సమస్య ఏదైనా యోజనతో, సమన్వయంతో సమస్య పరిష్కారాని కోసం వెతికిందన్నారు.. డాక్టర్ జి, ఎడ్గేవర్ పాత్ర దేశ చరిత్రలో మర్చిపోలేనిది అన్నారు... భారతీయ కుటుంబ వ్యవస్థ, పండగలు, సంస్కృతి, సాంప్రదాయాలు, భాష, వేషధారణ భిన్న సంస్కృతులను గౌరవించాలని, పాటించాలని, స్వభాష, స్వదేశీ, స్వబుషి ను పాటించాలని వాటితోపాటు పంచ పరివర్తనతో సంఘ కార్యకర్తలు పాటిస్తూ సమాజాన్ని కూడా అటువైపు దిశగా ఆలోచింపజేయాలని తెలిపారు.. సంఘ కార్యకర్త వ్యక్తి, కుటుంబం, సంస్థ, కంటే దేశ ప్రయోజనాలే విధిగా భావిస్తూ.. నాది,నీది అనీ కాకుండా మనది, మనందరిదీ అనే భావన వల్లే వంద సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం సాధ్యమైందన్నారు.. ఒకప్పుడు హిందూ అని చెప్పుకుని స్థాయి నుండి.. నేనే హిందువుని అని చెప్పుకొనే స్థాయికి తీసుకురావడంలో సంఘ సఫలీకృతమైందన్నారు. ప్రస్తుత సమాజంలో ఉమ్మడి కుటుంబల వ్యవస్థ పతనం, పర్యావరణ పరిస్థితులపై, విదేశీ వస్తువుల అధిక వాడకం పై ఆందోళన వ్యక్తం చేశారు... 2025 దసరా నుండి 2026 దసరా వరకు.. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏడాది పొడువున కార్యక్రమాలు నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య శిక్షక్ హరీష్, నవీన్, స్వదేశీ జాగరణ మంచ్ కామారెడ్డి జిల్లా సంఘర్షణ వాహిని ప్రముక్ దా. సంతోష్ గౌడ్, విశ్వ హిందూ పరిషత్ జిల్లా బాధ్యులు నంగునూరి చంద్రశేఖర్ అఖిల భారత విద్యార్థి పరిషత్ పూర్వ కార్యకర్తలు దోమల స్వామి, వడ్నాల భాస్కర్, మనోజ్, హరి ప్రసాద్, ఆముదాల సరేందర్, దుంప నర్సింలు, పోసు శివకుమార్, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...

ఎల్లారెడ్డి,సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)
బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు చప్పట్లు, కోలాటాలతో బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడారు. మంగళవారం మండలంలోని గండిమాసానిపేట్, అడవిలింగల్, భిక్కనూర్ తో పాటు వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రకరకాల పూలు పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా తీర్చిదిద్దారు. సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలను గ్రామంలోని ముఖ్య కూడళ్లకు తీసుకొచ్చారు. బతుకమ్మలను ఒకే చోట చేర్చి బతుకమ్మ ఆటలు ఆడుతూ చప్పట్లతో డీజే పాటలకు నృత్యాలు చేశారు. మరికొంతమంది మహిళలు కోలాటాలు ఆడుతూ పాటలు పాడారు.అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి):
శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 9వ రోజు అమ్మవారు శ్రీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా మండల కేందంలోని దుర్గామాతను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుర్గామాత మాలాదారులు మాజీ ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానించారు.అనంతరం గోపాల్ పెట్ గ్రామానికి చెందిన బెస్త సంగయ్య కుమార్తె బెస్త కావేరి ఎంబీబీస్ లో సీటు సాధించిన సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,నాయకులు వంశీ గౌడ్,ఫరీద్,దీపక్ రెడ్డి,కాంతం తదితరులు పాల్గొన్నారు.

కెనగందుల వాడలో పెద్దమ్మ తల్లి బోనాలు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 30 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండల కేంద్రంలో మంగళవారం పెద్దమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కనుగొందుల వాడాలో నుండి పెద్ద హనుమాన్ టెంపుల్ మీదుగా పోచమ్మ గల్లి నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా, మహిళలు బోనాలను ఎత్తుకొని సబ్‌స్టేషన్ సమీపంలో గల పెద్దమ్మ ఆలయం వరకు వెళ్లి దుర్గాదేవికి బోనాలను సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కనకదుర్గమ్మ అందరిని చల్లగా చూడాలని మంచి ఆయుష్షు ఆరోగ్యాలతో ఉండాలని దుర్గాదేవిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో కనగందుల గల్లి దుర్గామాత మండలి మహిళా భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా మోసిన వారికి ప్రాధాన్యం

కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మేల్దే లక్ష్మణ్

గాంధారి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ పార్టీకి 10 ఏళ్లుగా జెండా మోసిన వారికి టిక్కెట్లు కేటాయిస్తారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో విజయ దుందుభి మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మేల్దే లక్ష్మణ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి టిక్కెట్లు ఇస్తేనే పార్టీ మరింత బలవడుతుందని అభిప్రాయపడ్డారు. స్థానిక స్థాయిలో కార్యకర్తల శ్రమ, త్యాగాలను విలువైనవిగా గుర్తించకపోతే అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.యువతే కాంగ్రెస్ పార్టీకి బలమైన అస్త్రం అని, వారిని ముందుకు తీసుకెళ్లే విధంగా అవకాశాలు కల్పిస్తేనే గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ బలోపేతం అవుతుందని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గౌరవం ఇస్తారని, రైతులు, కూలీలు, నిరుద్యోగ యువత నమ్మకాన్ని గెలుచుకున్న పార్టీగా కాంగ్రెస్ నిలవబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

సిబ్బందికి జ్ఞాపికలు అందజేత

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 30. (ప్రజాజ్యోతి)
కలెక్టరేట్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ముఖ్యఅతిథిగా హాజరై గత తొమ్మిది రోజులుగా బతుకమ్మ పండుగ ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ శాఖల అధికారులకు, సిబ్బందికి మేమంటోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమైన బతుకమ్మ పండుగను అన్ని శాఖల సిబ్బంది ఆనందంగా జరుపుకుని ఐడిఓసి కి ప్రత్యేక పన్నెను తీసుకొచ్చారని అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్30(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లోని ఆలయాలు,ముఖ్య కూడళ్లు,కమ్యూనిటీ భవనాల వద్ద మహిళలలు,మహిళలు,చిన్నారులు రంగు రంగుల పూలతో అంకరించిన బతుకమ్మలను పెట్టి పాటలు పడుతూ, ఆటలు ఆడుతూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చెరువులు,కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

108, 102 అంబులెన్సుల తనిఖ

గాంధారి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలోని 108 మరియు 102 అంబులెన్సులను కామారెడ్డి జిల్లా 108-102-1962 కోఆర్డినేటర్ తిరుపతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లో ఆక్సిజన్, సిలిండర్ సహా వైద్య పరికరాలను పరిశీలించినట్లు తెలిపారు.అలాగే సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో 108, 102 సిబ్బంది సురేష్, ప్రకాశ్ గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు. మెరుగైన సేవల కోసం ఈ తనిఖీ చేపట్టినట్లు మేనేజర్ పేర్కొన్నారు.

వ్యవసాయ అధికారి పంటల పరిశీలన

గాంధారి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని వెంకటాపూర్, మేడిపల్లి శివార్లలో మంగళవారం వరి పంటలను మండల వ్యవసాయ అధికారి రాజలింగం పరిశీలించారు. ఈ సందర్భంగా కర్షకులతో మాట్లాడుతూ వరి పంటలపై మోనిపురుగు, మెడపుపు దాడులు ఎక్కువగా ఉన్నాయని గుర్తించారు. రైతులు ఈ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు.మోనిపురుగు నివారణకు నోవల్యూరాన్ 5.25o ఎండోసల్ఫాన్ %ఔ/ఔ% 300 గ్రా. o 200 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేయాలని, అలాగే మెడపుపు నివారణకు క్లోరుపైరిఫాస్ 6.5% %ఔ/ఔ% o ట్రైజోఫాస్ 21.33% 250 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.పంటల పరిస్థితులను గమనిస్తూ సమయానుకూలంగా పురుగుమందులు వాడితే మంచి దిగుబడులు సాధించవచ్చని అధికారులు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారి తనిఖీ చేసి, స్టాక్ మరియు రిజిస్టర్ పరిశీలించినట్లు తెలిపారు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ పరిశీలన

ఎల్లారెడ్డి సెప్టెంబర్, 30(ప్రజా జ్యోతి)
రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నగారా మొగాడంతో మొదట రాష్ట్ర ప్రభుత్వం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించడంతో మంగళవారం మండలంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆర్డీఓ పార్థ సింహారెడ్డి తో పాటు తహసీల్దార్ ప్రేమ్ కుమార్ స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ ను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు, గదులు, భద్రత తదితర అంశాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ ప్రకాష్, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

జిల్లాలో యూరియా కొరత లేదు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్

ఎడపల్లి సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)
నానో యూరియా వాడకంతో పంట దిగుబడి పెరుగుతుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోవింద్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ సందర్శించారు. ఈ సందర్భంగా సహకార సంఘంలో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి ఎరువుల కొరత లేదని అన్నారు. రైతులకు అవసరం ఉంటేనే యూరియాను మిగతా ఎరువులను అందించాలని సిబ్బందికి సూచించారు. వచ్చే యాసంగిలో రైతులు నానో యూరియాను వాడి పంట దిగుబడులను పెంచుకోవాలని సూచించారు. అలాగే రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి కోతలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వరరావు, సెక్టర్ ఏఈఓ శ్రీహరి, సహకార సంఘ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మాక్లూర్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి)
రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. నందిపేట్ మండలం వెల్మల్ గ్రామానికి చెందిన మోహన్(42 స') తన మోటార్ సైకిల్ పై సాయంత్రం 7 గంటల సమయంలో నిజామాబాద్ వెళ్తున్న అతడు మాదాపూర్ లో గేదలు అడ్డు రావడంతో వాహనం అదుపుతప్పి కింద పడ్డారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

మాక్లూర్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)
మాక్లూర్ మండలం లోని కొత్తపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 7మందిని మాక్లూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై రాజశేఖర్ సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న 7మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.4620 నగదు, 5 సెల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు.

గుంతలు పూడ్చివేత

నిజామాబాద్ రూరల్బీ సెప్టెంబర్, 30 (ప్రజా జ్యోతి)
రోడ్డుపై గుంతలను పూడ్చిన వీడిసి. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం చిన్న వాల్గోట్ నుండి సిరికొండ కు వెళ్లే బైపాస్ రోడ్డులో గుంతలను పుడ్చిన గ్రామ అభివృద్ధి కమిటీ. నిజామాబాద్ వెళ్లడానికి కొండూరు హై లెవెల్ బ్రిడ్జి భారీ వర్షాలకు కొట్టుకపోవడంతో, నిజామాబాద్ వెళ్లడానికి చిన్న వాల్గోట్ మీదుగా ప్రతిరోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగుతుండటంతో రోడ్డంతా గుంతలతో నిండిపోయింది. వర్షాలు పడడంతో, బరువైన వాహనాల రాకపోకల కారణంగా బైపాస్ రోడ్డు ప్రయాణికులకు నరకపాయంగా మారింది. వాహనాలు తరచూ దెబ్బతినడం, ప్రయాణికులు అసౌకర్యానికి గురవడం జరుగుతుండటంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.ఈ నేపథ్యంలో చిన్న వాల్గోట్ గ్రామ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు. ప్రజా సమస్యపై స్పందించి, స్వయంగా ముందడుగు వేసి జెసిపి సహాయంతో గుంతలను పూడ్చించారు. రహదారిపై రోడ్డుకు ఇరువైపులా మరమ్మత్తు పనులు చేపట్టడంతో రాకపోకలు సులభం అయ్యాయని గ్రామస్తులు అన్నారు. వాహనదారులు, ప్రయాణికులు మాట్లాడుతూ.. ప్రతి రోజు ఈ రోడ్డుపై ప్రయాణించడం చాలా కష్టంగా ఉండేది. వాహనాలు దెబ్బతిని ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉండేది. ఇప్పుడు గుంతలు పూడ్చడంతో ప్రయాణం సురక్షితంగా మారిందని పలువురు సంతోషం వ్యక్తం చేశారు.అలాగే అధికారులు కూడా రోడ్డ మరమ్మత్తుపై శ్రద్ద వహించి, శాశ్వతంగా సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో పీడిసి కమిటీ సభ్యులు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.

రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి పరామర్శ

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 30 (ప్రజా జ్యోతి)
రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వివిధ పార్టీల ఎమ్మెల్యేలు పరామర్శ. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం నాడు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, తెలంగాణ విత్తన అభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి , రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ , నిజామాబాద్ మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నాగేష్ రెడ్డి లు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించారు. అనంతరం లక్ష్మీ నర్సమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అంత్యక్రియలో పాల్గొనడం జరిగింది. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషుల తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

చండీయాగ హెూమం..

కలెక్టర్, పోలీస్ కమిషనర్ హాజరు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 30 (ప్రజా జ్యోతి)
జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు మంగళవారం ఏర్పాటు చేసినటువంటి దుర్గా పరమేశ్వరి మాత మందిరంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగముగా ఏర్పాటు చేసినటువంటి నేడు " మహా చండీయాగం " కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పాల్గొనడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ జి. బస్వా రెడ్డి, అదనపు డీసీపీ (ఏఆర్) శ్రీ రామచంద్రరావు , అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీ అంకిత్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ శ్రీ అభిజ్ఞాన్ మాల్వీయ, బోధన్ సబ్ కలెక్టర్ శ్రీ వికాస్ మహాత్తో , డిఎం అండ్ హెచ్ ఓ శ్రీమతి రాజశ్రీ , ట్రైనీ కలెక్టర్ మరియు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ , ట్రాఫిక్ ఎసిపి లు , సీఐలు ఎస్సైలు తదితరులు పాల్గొనడం జరిగింది.

పదవి విరమణ సిబ్బందికి సత్కారం

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 30 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ పోలీస్ శాఖలు సెప్టెంబర్ 30 న మంగళవారం పదవి విరమణ చేసిన సిబ్బంది, ఈ విధంగా ఉన్నారు. కె. బాబురావ్, ఎస్.ఐ, 1 టౌన్ పోలీస్ స్టేషన్, నిజామాబాద్ పోలీస్ శాఖలో (41) సంఎఎ ల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ" పొందినారు. ఎమ్.డి. నసీరుద్దీన్, ఎస్.ఐ. ఐ.డి.ఓ.సి అటాచ్మెంటు, నిజామాబాద్ పోలీస్ శాఖలో (41) సం? ల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ " పొందినారు. కె. వనజా రాణీ, ఆఫీస్ సూపరింటెండెంటు, పోలీస్ కార్యాలయం నిజామాబాద్ పోలీస్ శాఖలో (40) సంఎఎ ల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ" పొందినారు. మంగళవారం వీరి "పదవి విరమణ" వీడ్కోలు కార్యక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది. శాలువలతో సత్కరించి" పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు(జ్ఞాపికలతో) " ఘనంగా సత్కరించడం జరిగినది.ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య మాట్లా డుతూ.. పోలీస్ శాఖలో ఎంతో పనిపత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండాపదవి విరమణ చేయడం ఎంతో గొప్పవిషయమని ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికిపదవి విరమణ తప్పక ఉంటుందని, మీరు డిపార్టుమెంటుకు చేసిన సేవలు ఎంతో ఘననీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని, మీరు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు.ఈ వీడ్కోళ్లుసందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) శ్రీ బస్వారెడ్డి, ట్రాఫిక్ ఎ.సి.పి శ్రీ మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం, టౌన్ 1 ఎస్.హెచ్.ఓ శ్రీ రఘువీర్, రూరల్ ఎస్. ఐ శ్రీ ఎమ్.డి. ఆరీఫ్ , రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీ తిరుపతి వారికుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.